

నిరుపయోగంగా

కియోస్క్ యంత్రాలు

- లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా
- పట్టించుకోని అధికారులు



ప్రజాశక్తి- గుడిపాల: రైతు సేవాకేంద్రాల్లో కియోస్క్ యంత్రాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల వ్యయంతో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన యంత్రాలు సేవలు అందించకుండా మూలకు చేరాయి. రైతులకు మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో రైతుసేవా కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఈ యంత్రం పనిచేయాలంటే ఇంటర్నెట్ సౌకర్యం ఉండాలి. గత ప్రభుత్వం యంత్రాలిచ్చిందే తప్ప ఇంటర్నెట్ సౌకర్యం కల్పించలేదు. దీంతో సిబ్బందే సొంత నిధులతో ఈ సదుపాయం ఏర్పాటు చేసుకుని సేవలందించారు. తర్వాత ఫోన్‌లోనే అందుకు సంబంధించిన యాప్ ఉండటంతో యంత్రాలను పట్టించుకోలేదు. ఫలితంగా రైతు సేవా కేంద్రాల్లో కియోస్క్ యంత్రాలు నిరుపయోగంగా మూలనపడ్డాయి.

గుడిపాల మండలంలో 17 రైతు సేవా కేంద్రాలల్లోని కియోస్క్ యంత్రాలు అన్ని మరమ్మతులకు గుర్రై మూలన పడేశారు. తొలి ఏడాదిలో సిబ్బంది సొంత డబ్బులతో ఇంటర్నెట్ రీఛార్జి చేసి వినియోగించారు. వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బందితో సంబంధం లేకుండా రైతులే స్వయంగా కేంద్రానికి వెళ్లి, వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, యంత్రాలు, పశు గ్రాసం వంటివి అవసరమైన పరిమాణంలో కియోస్క్ యంత్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చు. ఇందుకు అవసరమైన నగదు రైతు చెల్లిస్తే 48 గంటల్లో అందిస్తామని ప్రకటించారు. ఆచరణలో సక్రమంగా అమలు చేయకపోవడంతో యంత్రాలు మూలనపడ్డాయి. యంత్రాలకు ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు, బ్యాటరీలు పనిచేయకపోవడంతో అధికారులు, సిబ్బంది వీటిని గాలికి వదిలేశారు. దీంతో లక్షలాది రూపాయలు ప్రజాధనం వృధాగా పోయిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని వాటిని వినియోగంలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

నాలుగు రెట్లు అదనంగా విద్యుత్ బిల్లులు

సిపిఎం ప్రజా చైతన్య యాత్ర దృష్టికి...

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'కూటమి' హయాంలో నాలుగు రెట్లు అదనంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వినియోగదారులు సిపిఎం ప్రజా చైతన్య యాత్రల దృష్టికి తెచ్చారు. శనివారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎవి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, సుందరయ్యనగర్ శాఖా సభ్యులు ఆ ప్రాంతంలో ఇల్లిల్లు తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8-17 తేదీల్లో ప్రజా చైతన్య యాత్రలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దోబీఘాట్ వృత్తిదారుల సమస్యలు తెలుసుకున్నారు. దోబీఘాట్ పక్కనే చెత్తను వేయడం వల్ల దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. విద్యుత్ తీగల సబ్‌స్టేషన్ ఉండడంతో ప్రమాదంగా ఉందన్నారు. విద్యుత్ బిల్లులు నాలుగు రెట్లు అధికంగా వస్తున్నాయన్నారు. నిజమైన లబ్ధిదారులకు పక్షపాతం వచ్చినా పింఛన్ ఇవ్వని దుస్థితి ఉందని, కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదన్నారు. బిసి కార్పొరేషన్ నుంచి వాషింగ్ మిషన్లు, ఐరన్‌బాక్సులు సబ్సిడీపై రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఎవి నాగేశ్వరరావు, వందవాసి నాగరాజు మాట్లాడుతూ 17వ తేదీ వరకూ ప్రజా సమస్యలు తెలుసుకుని, 22-28 తేదీల్లో ఆయా సచివాలయాల్లో అర్జీలను ఇస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, సిపిఎం జిల్లా నేతలు టి సుబ్రహ్మణ్యం, ఎస్ జయచంద్ర, పి సాయి లక్ష్మి, యన్ మాధవ్, రవి, ఎం నరేంద్ర, పి బుజ్జి, ఎం జయంతి, పి రమేష్, ఆర్ మల్లికార్జునరావు, రామకష్ణ, బాలాజీ, ఎండి శ్రీనివాసులు పాల్గొన్నారు.



సిపిఎం నాయకులకు దోబీఘాట్ సమస్యలను వివరిస్తూ..

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు ఎమ్మెల్యే వారి కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే తరపున మేయర్ ఎస్.అముద, నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, రెవెన్యూ అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు అందించిన వినుతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మొత్తం 24 వినతులు అందగా.. శాఖల వారీగా ఆన్ లైన్లో నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




వినతులు స్వీకరిస్తున్న నగర కమిషనర్ నరసింహప్రసాద్, మేయర్ అముద

వస్తాయో.. రావో..?

జిల్లాలో రాయితీ రుణాల జాతర

ప్రజా'దృష్టి'



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్సిడీ రుణాల జాతర సాగుతోంది.. రుణాలు వస్తాయో ...రావో.. గానీ సబ్సిడీ రుణాలపై ఆశతో అభ్యర్థులు భారీగా దరఖాస్తులు చేశారు. బీసీ కార్పొరేషన్ రుణాలు కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక ఇంటర్వ్యూలు కూడా దాదాపు జిల్లాలో పూర్తి చేశారు. చిత్తూరు జిల్లాలో 2,800 యూనిట్లు బీసీ కార్పోరేషన్ ద్వారా మంజురు చేసింది. కుప్పం రూరల్ పరిధిలో 3వేలకు పైగా బీసీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నరంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బీసీ కార్పొరేషన్ ద్వారా మంజురు చేస్తున్న 2,800 యూనిట్లు రూ.61.25 కోట్లు మంజురు చేస్తున్నారు. ఇందులో ప్రభుత్వ వాట రూ.30.62కోట్లు సబ్సిడీగా అందజేస్తోంది.

ప్రభుత్వం సబ్సీడీ పెంచడంతో రుణాల కోసం దరఖాస్తుల సంఖ్య పెరిగింది. మూడు స్లాబ్‌లో మంజురు చేస్తున్న రుణాలు లక్ష, రెండు లక్షలు, మూడు లక్షలు, ఐదు లక్షల వరకు మంజురు చేస్తున్నారు. సబ్సిడీ భారీగా ఉండటంతో సబ్సీడీ రుణాలపై ఆశలు పెట్టుకున్న అభ్యర్థులు ఎలాగైనా ప్రజాప్రతినిధులు, తెలిసిన అధికారుల ద్వారా రుణాలు దక్కించుకొనే ప్రయత్నాలు జోరుగా సాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లో బీసీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల్లో తమ పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. అభ్యర్థుల జాబితాను నియోజవర్గ శాసనసభ్యులు తెప్పించుకొని పావులు కదుపుతున్నారు. తమ అభ్యర్థులకే రుణం మంజురు చేయాలంటూ అధికార పార్టీ నేతల ఒత్తిళ్ళకు అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

వివిధ కార్పొరేషన్ల ద్వారా అంటే బ్రహ్మణ కార్పొరేషన్ ద్వారా 16 యూనిట్లు రూ.33లక్షలు, ఈబీసి 89 యూనిట్లు 1.75కోట్లు, కమ్మ 73 యూనిట్లు 1.46కోట్లు, క్షత్రియ 11 యూనిట్లు 23 లక్షలు, రెడ్డి కార్పొరేషన్ 65 మందికి రూ.1.30కోట్లు మంజురు చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం మంజురు చేస్తున్న రుణాలకు 50 శాతం సబ్సీడీ రూపంలో లభిస్తుంది. బీసీ సబ్సీడీ రుణాలు లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసిన తరువాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాల విధివిధానాలు ఖరారు చేయనుంది. దళిత, గిరిజన కులాలకు చెందిన యువకులు ప్రభుత్వం విధివిధానాలు ఎప్పుడు ఖరారు చేస్తుందా ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్స్ ద్వారా అందిస్తున్న సబ్సీడీ రుణాల విషయంలో రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులకు మంజురు చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

ఘనంగా సావిత్రమ్మ మహిళా కళాశాల 43వ వార్షికోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో 43వ కళాశాల వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.మనోహర్ అధ్యక్షత వహించారు. 2024- 25 విద్యాసంవత్సరంలో జరిగిన అంశాలతో వార్షిక నివేదికను సమర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ మాతృభాష మన కన్ను లాంటిదని ఇతర భాషలు కళ్లద్దాల వంటివని కంటిచూపు ఉంటేనే కళ్లద్దాలు పనిచేస్తాయని కాబట్టి మాతృభాషను మరువకుండా ఇతర భాషలను సైతం నేర్చుకోవాలన్నారు. మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అ ప్రాంతం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో అన్ని విషయాలలో సమానంగా ఉన్నారని, దేనికి తీసిపోరని చెప్పారు.

స్వమిత్వ పై ఒకరోజు శిక్షణ



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డిపిఒ సుధాకర్‌రావు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా పరిషత్ సమావేశహాల్‌లో శనివారం జిల్లా పంచాయతీ అధికారి, విస్తరణ అధికారి, సర్వే ఏడీ, ఈవోపిఆర్‌లు, పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు చిత్తూరు డివిజన్ వారు ఒక్కరోజు స్వమిత్వ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు మాట్లాడతుతూ స్వమిత్వ స్టాండర్ట్ ఆపరేటింగ్ ప్రొసెసింగ్, రోవర్స్‌తో ఎలా పనిచేయాలి, గ్రామ కంఠాల్లో ప్రావర్టీ పార్సెల్ మ్యాప్స్ ఎలా చేయాలనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమాల ద్వారా అవగాహన పెంచుకోవాలని కోరారు.

మహిళలు మహారాణులు

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



చిత్తూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజు మహిళా దినోత్సవంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఐసిడిఎస్, డిఆర్‌డిఏ, మెప్మా, జిల్లా మహిళా సమాఖ్య సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ప్రతి పురుషుడు మహిళల పట్ల గౌరవంతో మెలగాలని, మహిళా సాధికారతకు తోడ్పడాలని తెలిపారు. సమాజ వికాసానికి సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. నగర మేయర్ అముద మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే భాధ పడే స్థాయి నుంచి ఆడపిల్లలు పుడితే గర్వించే స్థాయికి వచ్చామని, ప్రతి స్త్రీ తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ మాట్లాడుతూ ఇంటి ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం వంటివి మహిళల పైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఆర్‌డిఏ ద్వారా 576 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రూ.97 కోట్ల 72 లక్షలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా 3740 మంది పట్టణ స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 28.93 కోట్లు మెగా చెక్కును కలెక్టర్ అందజేశారు. డిఆర్‌డిఏ పీడీ శ్రీదేవి, డిఎంఅండ్‌హెచ్ఒ సుధారాణి, డిసిహెచ్ఎస్ వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధిలో మహిళల శక్తి కీలకపాత్ర పోషిస్తుందని జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు చెప్పారు. చిత్తూరు రెండవ డిపో ఆవరణంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం పై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచిన షర్మన్ పాఠశాల విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందించారు. పర్సనల్ అధికారి షహజాత్, చిత్తూరు ఒకటి, రెండవ డిపో మేనేజర్లు కష్ణమూర్తి, రూపశ్రీ, అసిస్టెంట్ మేనేజర్ అల్తాఫ్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చిత్తూరు యుటిఎఫ్ కార్యాలయంలో మహిళా సదస్సు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.దీనావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన మహిళా ఉపాధ్యాయినిలను సన్మానం చేయడం జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి.రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మణిగండన్, జిల్లా సహాధ్యక్షులు రెహానా బేగం, కే రెడ్డప్ప నాయుడు, ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి షకీలా బేగం, చిట్టెమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు పాల్గొన్నారు.

కుప్పం రూరల్: కడా ఆధ్వర్యంలో పట్టణంలోని నందమూరి తారక రామారావు క్రీడాప్రాంగణంలో, అలాగే బీసీఎన్ విద్యాసంస్థలలో, ద్రావిడ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య దొరస్వామి, బిసిఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ నాగరాజు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కడా పీడి వికాస్ మరమ్మత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మిస్ ఆంధ్రగా ఎంపికైన చందన జైరామ్ హాజరయ్యారు.



కుప్పంలో కడా పీడీ

సోమల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ మేటిమంద ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లత ఆధ్వర్యంలో అంగన్వాడీ దీక్షవాణి, ఆయా మహాలక్ష్మమ్మ, వంటమ్మ జయమ్మను ఘనంగా సన్మానించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు లతా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీపడుతూ ముందుకు తీసుకు వెళుతున్నారని రానున్న రోజుల్లో మహిళలు చేయలేని పని అంటూ లేకుండా సమాజంలో గౌరవంగా ఉన్నత స్థాయికి చేరే రోజులు వస్తాయని అన్నారు.



మహిళలకు టైలరింగ్ శిక్షణ

కార్వేటినగరం: పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ మహారాణులుగా వెలుగొందుతున్నారని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతబాలాజీను ఎంపీడీవో, ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద, శాలువ కప్పి మెమోంటోలను అందించి సత్కరించారు. పర్యవేక్షకులు ఇందిరా, శామిని, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మమత, రాధమ్మ, విజయ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు డాక్టర్ విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా మహిళలు ఆరోగ్యం పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలను, పోషకారం గురించి వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి, డాక్టర్ శాలిని పాల్గొన్నారు.

గుడిపాల: స్థానిక సీఎస్ఆర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో పురుషులకు సమానంగా రాణిస్తున్నారని స్త్రీ శక్తి ప్రపంచానికి ఆదర్శమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, అధ్యాపకులు సుధ, మీనాకుమారి, రేవతి, గాయత్రి, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



పలమనేరులో ఎమ్మెల్యే



చిత్తూరు యుటిఎఫ్ ఆధ్వర్యంలో

గంగాధర నెల్లూరు: మహిళ దినోత్సవ సందర్భంగా గంగాధర నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో శనివారం ఉత్తమ సిడిపిఒ వినతశ్రీ కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అదేవిధంగా సూపర్వైజర్ కే.అనురాధ, ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా గోవిందమ్మ అవార్డులను కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే పెనుమూరు మండలానికి చెందిన తనూజ హెల్పర్‌గా అవార్డు అందుకున్నారు. టిడిపి జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లేపల్లి పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన వనజ అనే వికలాంగురాలికి ద్విచక్ర వాహనాన్ని ఉచితంగా అందించారు.

తవణంపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తవణంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో వెటర్నరీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని అధికారులు సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. పశుసంవర్ధకశాఖ అధికారిని లావణ్య, ఏపీవో లలిత పాల్గొన్నారు.

ఐరాల: ఐరాల రీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంకు ఐరాల సబ్ ఇన్స్పెక్టర్ నరసింహులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రీడ్స్ సంస్థ దళిత మహిళా ధ్వని కళాబృందం సభ్యులు పాల్గొని, జానపద గేయాలు, కోలాటం మహిళా సమస్యలపై అవగాహన కల్పిస్తూ నాటిక ప్రదర్శించగా వీరికి బహుమతులు అందజేశారు. అభయం కలెక్టివ్స్ నాయకులు కె.గణేష్, ఎం. కాంచన, హెల్త్ వర్కర్స్ లావణ్య, నాని, సెయింట్ స్టీఫెన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఉషాకిరణ్, రీడ్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చైర్మన్ థియోస్టీఫెన్, మేనేజర్ శైలస్ పాల్గొన్నారు.

పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సరళమైన విధానాలతో అన్ని రకాల ప్రోత్సాహకాలు, సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మెప్మా మేనేజర్ బాబా, ఆర్వీ బాలాజీ, కౌన్సిలర్లు సునీతా నాగరాజు, కిరణ్, బీఆర్‌సీ కుమార్ పాల్గొన్నారు. అలాగే కోర్టు ప్రాంగణంలో ఘనంగా మహిళ దినోత్సవం మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



కార్వేటినగరంలో..

బంగారుపాళ్యం: మహిళలను గుర్తించుకోవడం మన బాధ్యతని నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రదీప్ బెహరా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు సత్కార కార్యక్రమం గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. సర్పంచ్ ఉమాదేవి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శేషాద్రి, ప్రధానోపాధ్యాయులు ధనంజయరాజు, సిఆర్‌పి సుశీల పాల్గొన్నారు.


శాంత కుమారికి 'విద్యా సేవారత్న' జాతీయ పురస్కారం

వి. కోట : స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పిఈటిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గడ్డం శాంత కుమారి విద్యా సేవారత్న జాతీయ పురస్కారం-2025 అందుకున్నారు. గత 34 సంవత్సరాల నుండి విద్యారంగంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దన శాంతకుమారి అటు సాహితీ రంగంలోను తనదైన ముద్ర వేశారు. పలుమార్లు ప్రముఖుల నుండి జిల్లా స్థాయిలో ఉగాది పురస్కారాలు పొందారు. జాతీయ కవి సమ్మేళనాలలో పాల్గొని పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. వీరి సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ హైదరాబాద్, శ్రీదేవి కళావేదిక ఐరాల వారు సంయుక్త ఆధ్వర్యంలో కాణిపాకంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాంతకుమారికి పురస్కారాన్ని ప్రదానం చేశారు.



వికోటలో శాంతకుమారికి సన్మానం

యాదమరి: మహిళలు స్వయంకృషి ఎదగాలని నగర మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ హేమలత పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు జిల్లా మహిళా సమైక్య కార్యాలయంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలలకు టైలరింగు శిక్షణతో పాటు మెషిన్ మంజూరు చేస్తామని తెలిపారు. డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లిలో..

ఎస్ఆర్ పురం: కార్వేటినగరం ప్రాజెక్టులో ఎస్ఆర్‌పురం, వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలలోని అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి, అంగన్వాడీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించినదుకు గాను సిడిపిఓ పద్మ సునంద జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.



సిడిపిఓ పద్మ సునంద

కాలిపోతున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

• స్పందించని అధికారులు • పంటలకు అందని నీరు • రైతుల కంట కన్నీరు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: రైతులు ఎన్నో ఆశలతో తన వ్యవసాయ పొలంలో పంటలు సాగు చేస్తున్నారు. పంటలకు నీరే ప్రధానం.. ఇందుకు ప్రధానంగా వ్యవసాయ బోరు బావులు, బావులు ద్వారానే రైతులు నీరు అందించాల్సి వుంది. ఇలా అందించాలంటే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ముఖ్యం.. ఇందుకోసం రైతన్నలకు విద్యుత్ శాఖ గతంలో తమ వ్యవసాయ బోరు బావుల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. అవి ప్రమాదవశాత్తు కాలిపోతున్నాయి. వాటిని తిరిగి అమర్చడంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శలు వెల్లువెత్తున్నాయి. దీనిపై పలుమార్లు విద్యుత్ శాఖ కార్యాలయం చుట్టూ తిరిగినా స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. ' ఈ రోజు.. రేపు..' అని సర్ది చెప్పి వెనక్కి పంపేస్తున్నారని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

వెదురుకుప్పం మండలంలో మొత్తం 25 పంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలలో చాలావరకు వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారే అధికంగా వున్నారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. దీంతో రైతన్నలు ఎక్కువ భాగం తమ పొలంలో ఖాళీ లేకుండా ఏదో ఒక పంటను పండించారు. విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం ఈ నెలలో 17 ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయని తిరిగి అమర్చామని చెబుతున్నారు. ఇది వాస్తవం కాదని రైతన్నలు పేర్కొంటున్నారు.

అన్నదాతలు అవస్థలు..

ఇద్దరు, ముగ్గురు రైతులకు సర్వీసులు వున్న చోట ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తారు. ఒక లెక్క ప్రకారం 14 హెచ్ పి, మరొకటి 25 హెచ్‌పి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటాయి. వారి వారి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఆధారంగా వీటిని అమర్చుతారు. అయితే ప్రస్తుతం ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే... వేసిన పంటను కాపాడుకునేటందుకు ఆ రైతన్న పక్కనే ఉన్న మరొక ట్రాన్స్‌ఫార్మర్లలో తగిలించుకొని వ్యవసాయ పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తాడు. అందులో ఉన్న రైతులు మా ట్రాన్స్‌ఫార్మర్లలో మీ విద్యుత్ కనెక్షన్‌ను తగిలించుకోవద్దు.. మా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి..అని రైతులను హెచ్చరిస్తుంటారు. దీంతో ఏమి చేయాలో తెలియక మనసులోనే మదనపడుతూ రాత్రి వేళల్లో కంటి మీద కునుకు కూడా కరువైందని రైతులు పేర్కొంటున్నారు. ఇలా అయితే రైతు కుటుంబాలు ఎలా అభివృద్ధి చెందుతాయి?' అని రైతులు విద్యుత్ అధికారులను, కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

15 రోజులుగా తిరుగుతున్నాం..



మా పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి 15 రోజులు పైనే అవుతోంది.. చవటగుంటలో కరంటోళ్లకి చెప్పాము. బిగిస్తామని చెప్పారు. ఇంత వరకు బిగించలేదు. మా చేనులో వరిపైరు కాపాడుకునేటందుకు నానా తంటాలు పడుతున్నాం..

- కేశవుల రెడ్డి, రైతు, పచ్చికాపల్లంపేట.



అన్ని బిగించాము..

మండలంలో 17 ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయాయి.. వాటిని బిగించాము.

- రంగనాథం, విద్యుత్ శాఖ అధికారి, వెదురుకుప్పం మండలం.

క్రైం న్యూస్

అక్రమ మద్యం విక్రయదారులు అరెస్ట్

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అక్రమ మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని బలిజపల్లి, తుంబకుప్పం , విరుపాక్షిపురం గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయిస్తున్నట్టు సమాచారం రావడంతో దాడులు చేసి బలిజపల్లి గ్రామానికి చెందిన మొగిలప్ప కుమారుడు వేమన్న తన ఇంటి వద్ద ఆంధ్ర మద్యం బాటిల్ 30 పట్టుబడ్డాయని, తుంబకుప్పంకి చెందిన రామచంద్రారెడ్డి కుమారుడు మునిరత్నం రెడ్డి వద్ద యాభై ఆంధ్ర మద్యం బాటిళ్లు, విరుపాక్షపురానికి చెందిన కృష్ణయ్య కుమారుడు గోపి వద్ద 30 ఆంధ్ర మధ్య బాటిళ్లు పట్టుకుని అక్రమ మద్యం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న ఏజెన్సీలపై కూడా దాడులు చేస్తామని పోలీసులు తెలిపారు.



గడ్డివామి మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక అధికారులు

గడ్డివామి దగ్ధం

రూ.30 వేల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-చౌడేపల్లి: గడ్డివామి దగ్ధమై రూ.30వేలు ఆస్తి నష్టం సంబవించిన సంఘటన చౌడేపల్లిలో శనివారం చోటు చేసుకుంది. పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు కథల మేరకు.. మండలంలోని ఆమిని గుంట పంచాయతీ నూనెముద్దనపల్లి వెంకటరమణకు గ్రామంలో గడ్డివామి వుంది. అజాగ్రత్త కారణంగా గడ్డివామికి నిప్పు అంటుకుంది. చుట్టుపక్కల వారు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.30 వేలు ఆస్తి నష్టం వాటిల్లిందని సుబ్బరాజు తెలిపారు.



టెన్తు ప్రశ్నాపత్రాలను పోలీసు స్టేషన్‌కు చేరుస్తున్న అధికారులు

పోలీస్ స్టేషన్‌కు 'పది' ప్రశ్నాపత్రాలు

ప్రజాశక్తి - సోమల: సోమల మండలంలో మార్చి 17వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిం చనున్న దృష్ట్యా ప్రశ్నాపత్రాలు శనివారం సోమల పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ఎంఈఓ కేశవరెడ్డి, సదుం ఎంఈఓ దామోదరం ఇద్దరూ పూర్తి బందోబస్తు మధ్య పోలీస్ స్టేషన్ కు చేరిన ప్రశ్న పత్రాలను స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో భద్రపరి చారు. ఏరోజుకారోజు ప్రశ్న పత్రాలను ఆయా సబ్జెక్టుల ఆధారంగా పోలీసుల ఆధ్వర్యంలో ఆయా కేంద్రాలకు తరలిస్తారని వారు తెలిపారు.



గౌరవ డాక్టరేట్ స్వీకరిస్తున్న రాజశేఖర్ దీక్షితులు

రాజశేఖర్ దీక్షితులకు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి-చౌడేపల్లి: స్థానిక మృత్యుం జయశ్వర స్వామి ప్రధానార్చకుడికి గౌరవ డాక్టరేట్ లభించింది. పశ్చిమ బెంగాల్ కలకత్తాలో దేశ స్థాయిలో బ్రాహ్మణ సమ్మేళనం నిర్వహిం చారు. ఈ సమ్మేళనంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ హెరిటేజ్ విశ్వ జ్యోతి విద్యాపతి సంస్కృత మహా విద్యాలయం తరపున తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు రాజశేఖర్ దీక్షితులు తెలిపారు. వేద శాస్త్రంలో రాజశేఖర్ దీక్షితుల ప్రతిభకు అవార్డు దక్కిందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.



ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న నిర్వాహకులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కుప్పం రూరల్:

కుప్పం పట్టణంలోని పి ఈ ఎస్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు 22 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేసినట్టు తెలిపారు. వీరందరికీ స్థానిక పిఇఎస్ వైద్య కళాశాలలో ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పి ఈ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బి ఆర్ దొరస్వామి నాయుడు మృతికి సంతాపాన్ని తెలుపుతూ ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి ఈ ఎస్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న వాల్మీకి సంఘం నాయకులు

వాల్మీకులను ఎస్‌టిల జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి- పెద్దపంజాణి:

రాష్ట్రంలోని వాల్మీకి సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘం నాయకులు గెడిదేసి వెంకట రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వాల్మీకి మహర్షి విగ్రహాన్ని పూలమాలవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వాల్మీకి సంఘ వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఇటీవల అసెంబ్లీ సమావేశంలో పుటపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రస్తావించినందుకు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి కుటుంబ సభ్యుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఎస్టీల్లో అధిక జనాభా అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని కూటమి ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని మండల వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దొరస్వామి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, పలమనేరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నేలపల్లి తలారి రమేష్,పలమనేరు సమన్వయకర్త మల్లప్ప,మండల యూత్ అధ్యక్షులు పెద్దారికుంట హరి పాల్గొన్నారు.

పశు వైద్యాధికారి శ్రీవిద్యకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి - ఎస్ ఆర్‌పురం :

ఎస్ఆర్ పురం, తయ్యూరు పశు వైద్యశాల పరిధిలోని గ్రామ పంచాయతీలలో పాడి రైతులు అందరికీ అందుబాటులో ఉంటూ మూగజీవాలకు గ్రామాలలో విస్తృత సేవలు అందించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్యకు ఉత్తమ డాక్టర్ అవార్డు ఇచ్చారు. ఎస్ఆర్ పురం మండలం లోని తయ్యూరు పశు వైద్యశాలలో ఆమె ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి నేటి వరకు మండలంలో గ్రామ రైతుల మూగజీవాలకు అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ శ్రీవిద్యకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ డాక్టర్ అవార్డును కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ..మండల పరిధిలోని పాడి రైతుల మూగజీవాలకు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

దొరస్వామి నాయుడుకి సంతాపం



ప్రజాశక్తి- కుప్పం రూరల్:

పీఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవ స్థాపకులు డాక్టరు ఎంఆర్ దొరస్వామి నాయుడు సంతాప సభను కుప్పం పిఈఎస్ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై, పి ఈ ఎస్ వైద్య కళాశాల వ్యవస్థాపకుల చిత్రపటానికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన విద్యారంగానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డీన్ డాక్టరు హెచ్ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ దొరస్వామి నాయుడు ధ్యేయం, పట్టుదల, కృషి వల్లే పీఈఎస్ గ్రూప్ దేశంలోనే ప్రఖ్యాత విద్యా సంస్థగా ఎదిగిందని తెలిపారు. విద్యలో నాణ్యత, పరిశోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆయన చూపిన దారి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు.



బృందావన్‌లో మహిళా దినోత్సవంనిర్వహిస్తున్న దృశ్యం

'బృందావన్'లో మహిళా దినోత్సవం వేడుకలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ :

బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి ప్రియ తేజ గారి చేతుల మీదుగా జ్యోతి వెలిగింపుతో ప్రారంభించడం జరిగినది .మహిళలు కుటుంబ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఎక్కడైతే స్త్రీ గౌరవించబడుతుందో అక్కడ ప్రశాంతత అభివృద్ధి ఉంటుందని మహిళల గొప్పతనాన్ని కొనియాడటం జరిగినది. "ఇంటికి దీపం ఇల్లాలు "అని ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారు అక్కడ ప్రశాంతత లక్ష్మి తాండవిస్తుందని స్త్రీల గొప్పతనాన్ని కొనియాడడం జరిగినది. ఈ ఉత్సవాన్ని ఆనందంగా పాఠశాల వ్యవస్థాపకులు పాఠశాలలో పనిచేసే మహిళలను పేరుపేరునా వారి సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని సంతోషంగా ఆనందకరమైన వాతావరణంలో జరుపుకున్నారు.

లోక్ అదాలత్ తీర్పు.. అంతిమం

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ భీమారావు



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: రాజీ చేసుకోదగిన అన్ని కేసులను లోక్ అదాలత్‌లో రాజీ చేస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాదికార సంస్థ ఛైర్మన్ ఇ భీమారావు పేర్కొన్నారు. స్థానిక జిల్లా కోర్టు సమావేశం హాలులో శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యంఎస్ భారతి, 1వ అదనపు జిల్లా న్యాయమూర్తి రమేష్, 6 వ అదనపు జిల్లా న్యాయమూర్తి బాబునాయిక్, బార్ అసోషియేషన్ అధ్యక్షులు శంకర్ నాయుడు, డిఎస్పీ సాయినాధ్ లతో కలసి జాతీయ లోక్ అదాలత్ ప్రారంభానికి అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగిన అన్ని రకాల కేసుల రాజీ చేస్తామన్నారు. సుప్రీంకోర్టు, జాతీయ న్యాయసేవాదికారి సంస్థ, రాష్ట్ర న్యాయసేవాదికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 13 కోర్టుల పరిధిలో 32 బెంచ్ లు ఏర్పాటు చేసిందన్నారు. లోక్ అదాలత్ ఇచ్చిన తీర్పు అంతిమ తీర్పు అనిదాని పై ఆపిల్ కూడా ఉండదన్నారు. లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుం దని, రాజీ మార్గమే రాచ మార్గమని తెలిపా రు. ఈ కార్యక్ర మంలో న్యాయ మూర్తులు, న్యాయ వాదు లు, బ్యాంక్, బీమా, సంస్థల అధికారు లు, కక్షిదారులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 428 కేసులు పరిష్కరించారు. ఇందులో సివిల్ కేసులు 12, క్రిమినల్ కేసులు 393, బ్యాంకు రికవరీ కేసులు 23 కేసులు పరిష్కరించారు.

కుప్పం రూరల్: రాజీయే రాజమార్గమని, న్యాయ స్థానాలలో కేసులు పెట్టుకొని అనవసరంగా సమయాన్ని, ధనాన్ని వృథాచేసుకోరాదని అడిషనల్ సివిల్ జడ్జ్ వరుణ్ తేజ్ తెలిపారు. శనివారం కుప్పం న్యాయస్థానం నందు జాతీయ లోక్ అదాలత్‌ను ఆయన నిర్వహించారు. ఇందులో మొత్తం 268 కేసులు రాజీ కుదిర్చినట్టు తెలిపారు. ఇందులో సివిల్ కేసులు 8 ఉండగా, క్రిమినల్ కేసులు మాత్రమే 260 కేసులు రాజీ అయినట్టు తెలిపారు. న్యాయస్థానాలలో కేసులు పెట్టుకున్న కక్షిదారులు రాజీ కుదుర్చుకోవడం వల్ల వారి సమయంతో పాటు ధనం ఆదా అవుతుందని, కక్షిదారులు లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకొని కేసులను రాజీ కుదుర్చు కోవడం వల్ల ఇరు వర్గాలు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ చంద్రప్ప, న్యాయవాదులు, పోలీసు శాఖ, న్యాయస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో, బ్యాంకు అధికారులకు, పోలీస్ అధికారులకు రాజీ మార్గంలో సామరస్యంగా ఎక్కువ కేసులను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి లిఖిత , చిత్తూరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఉమా దేవి, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ లక్ష్మీపతి , సీనియర్ , జూనియర్ న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, కోర్టు సిబ్బంది, కాక్షిదారులు



కుప్పంలో

ప్రయాణం సురక్షితమేనా?

- ఇసుక ట్రాక్టర్ల అతివేగం - పొంచి వున్న ప్రమాదం

ప్రజాశక్తి -గుడిపాల: రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకను ప్రవేశ పెట్టినప్పటి నుండి ఇసుక ట్రాక్టర్లు యధేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నాయి. రోడ్లపై ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా ప్రయాణిస్తుండడంతో ఇటు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇసుక లోడ్‌పై కూలీలు ఎలాంటి ఆధారం లేకుండా కూర్చొని ప్రయాణిస్తుండడంతో ఏ నిమిషానికి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. ఎన్ ఆర్ పేట నుండి చీలాపల్లి క్రాస్ రోడ్డు వరకు రాత్రి, పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా ఇసుక ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. ట్రాక్టరు డ్రైవర్లు వాహానాలను నెమ్మదిగా నడిపితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం వుండదని వాహన చోదకులు పేర్కొంటున్నారు.



ఇసుక ట్రాక్టర్లపై ప్రమాదకర స్థితిలో ప్రయాణిస్తున్న దృశ్యం

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పలమనేరు: రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మండలంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో స్థిరమైన దిగుబడులు సాధించడానికి అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు, చిత్తూరు జిల్లాలో మామిడికి ప్రత్యామ్నాయంగా లాభదాయకంగా సాగు చేయాల్సిన పంటలపై కుప్పం, పలమనేరు నియోజకవర్గంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ యాంత్రీకరణ ద్వారా ఆధునిక సాగు విధానంతో రైతులు అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. పలమనేరు నియోజకవర్గం లోని 82 మంది రైతులకు 80 హెక్టార్ల విస్తీర్ణానికి ఒక కోటి రూపాయలు విలువైన సూక్ష్మ సేద్య పరికరాలను ఐదు ఎకరాల లోపు సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం రాయితీ, ఐదు ఎకరాలు పైబడిన రైతులకు 70 శాతం రాయితీతో అందించారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీతో ఉద్యాన పంటలలో అంతర సేద్యానికి ఉపయోగపడే పవర్ టిల్లర్ లను, మామిడికాయల నాణ్యతను పెంచడానికి ఉపయోగపడే మామిడి కవర్లను రైతులకు 50 శాతం రాయితీపై అందించారు. ఈ ప్రాంత రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అధికారుల సూచనలతో మంచి పంటల సాగు చేపట్టాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున రైతులకు డ్రిప్ పరికరాలను అందించడం చాలా మంచి విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ దత్తారెడ్డి, శాస్త్రవేత్త ఉద్యాన పరిశోధనా స్థానం, మదనపల్లి, పీరు సాహెబ్ కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి మామిడి పంటలో నల్ల తామర పురుగుల యాజమాన్యంపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి డి. మధుసూదన్ రెడ్డి , సూక్ష్మ సేద్య ప్రాజెక్ట్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం , ఉద్యాన సహాయ సంచాలకులు కోటేశ్వరరావు లతో పాటు టీడీపీ నాయకులు అర్వీ బాలాజీ, మాజీ ఎఎంసి ఛైర్మన్ రామచంద్ర నాయుడు, కిషోర్ గౌడ, రంగనాథ్, నాగరాజ రెడ్డి , జగదీష్ నాయుడు, రాంబాబు, సుబ్రమణ్యం శెట్టి , శ్రీరాములు, ప్రసాద్ నాయుడు , మురహర రెడ్డి, నాయకులు హాజరయ్యారు.



రైతులకు పరికరాల పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



అగ్నికి ఆహుతి అవుతున్న నీలగిరి తోట

నీలగిరి తోట అగ్నికి ఆహుతి

- రూ.50 వేల ఆస్తి నష్టం

ప్రజాశక్తి -పుంగనూరు:

వేసవి కాలం కావడంతో ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సంబంధిత అధికారులు మాత్రం వెంటనే స్పందించి మంటలను అదుపు చేస్తూ ఆస్తి నష్ట నివారణకు ప్రయ త్నాలు ముమ్మరం చేస్తున్నారు. పుంగనూరు మండలం షుగర్ ఫ్యాక్టరీ రోడ్డు బైనపల్లి గ్రామ సమీపాన నీలగిరి తోట వద్ద శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్ని మాపక శాఖ అధికారి సుబ్బరాజు ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి మంటలు అదుపు చేశారు. అయినా ఈ ప్రమాదంలో 50 వేల వరకు ఆస్తి నష్టం వాటి ల్లిందని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనాలు వేశారు. బైనపల్లి గ్రామానికి చెందిన వై చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు వై నారాయణరెడ్డి నీలగిరి తోట అగ్ని ప్రమాదానికి గురైంది. వెంటనే సెల్ఫ్ ట్యాంకు నీటితో మంట లను అదుపు చేసి పొలాలు లోపలికి వాహ నం వెళ్లలేని కార ణం గా సిబ్బంది ఫైర్ బీటర్స్ తో స్థానికుల సాయంతో మంటలు అదుపు చేశారు. ధూమపాన ప్రియులు సిగిరెట్‌ను ఆర్ప కుండా పారవేసిన ముక్కలు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని పరిసరాలను పరిశీలించి కనుగొన్నారు. ఈ ప్రమాదంలో నష్టం సుమారు రూ.50వేలు వరకు ఉండొచ్చని, సకాలంలో అగ్నిమాపక సిబ్బంది స్పందించి చుట్టుపక్కలకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు.

పారదర్శక భూపాలనే లక్ష్యం: ఎంపి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్:

పారదర్శక భూ పాలనే భూ ఆక్రమణ నిషేధ బిల్లు - 2024 లక్ష్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. భూ హక్కు చట్ట విషయంలో గత వైసిపి సర్కార్ సృష్టించిన గందరగోళానికి, విప్లవాత్మక నిర్ణయంతో కూటమి ప్రభుత్వం తెరదించిందనీ పేర్కొన్నారు. ఇది ఎన్డీఏ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం 2024 భూ ఆక్రమణ నిషేధ బిల్లు ద్వారా చారిత్రక తప్పిదాలను సరిదిద్దడం సాహసోపేత నిర్ణయమన్నారు. భూమిని నిజంగా కలిగి ఉన్న వారి చేతుల్లో ఉండేలా చట్టాన్ని అమలుపరచడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సఫలీకృతులయ్యారని, వారి కృషిని కొనియాడారు.

రైతుల పొలాల్లో విద్యుత్ వైర్ల చోరీ

ప్రజాశక్తి- తవణంపల్లి:

తవణంపల్లె రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఉన్న బోరు బావుల విద్యుత్ వైర్లు శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కత్తి రించి అపహరించుకుని వెళ్లారు. మండలంలోని కొత్త గోనెపల్లెకు చెందిన సిద్దయ్య శ్రీనివాసులు రెడ్డి, గోపీనాథ్, దేవరాజులు, ఏ మోహన్ రెడ్డికి చెందిన వ్యవసాయ విద్యుత్తు వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు అపహ రించుకుని వెళ్లారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గతంలోనూ ఇలాగే దొంగ తనం జరిగినప్పుడు పోలీసు లకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. పోలీసులు స్పందించి దొంగలను పట్టుకొని నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం: ఎంపిపి



మాట్లాడుతున్న ఎంపిపి లతా బాలాజీ

ప్రజాశక్తి -కార్వేటినగరం: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాలని ఎంపిపి లత బాలాజీ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీడీవో చంద్రమౌళి అధ్యక్షణ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి చెందేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అందుకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు వ్యవహరించాలని సూచించారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా తాగునీటి మోటార్ల మర్మతులు చేయించాలన్నారు. కత్తెరపల్లి పీహెచ్‌సి అటెండ రుపై దుండగులు దాడి చేశారని, రక్షణ కరువైందని పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరి పేర్కొన్నారు. జాండ్లపేట - పచ్చికాపల్లం బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని సర్పంచ్ శేఖర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో సర్వేయర్ లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, మండలంలో గ్రావెల్ దోపిడి యథేచ్ఛగా సాగు తోందని, చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ధనంజయ వర్మ కోరారు. ఆర్‌కెవిబిపేట పంచాయతీలో లంచం సమర్పిస్తేనే పనులు జరుగుతున్నాయని చర్యలు తీసుకో వాలని కోరారు. గ్రామ సమీపంలోని ఇసిరెడ్డి గుంట వద్ద ఇల్లు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు. సీకాయపట్టెడ- కొల్లా గుంట మార్గంలో విద్యుత్ లైన్లు లైన్లు ప్రమాదకరంగా మారాయని ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి పేర్కొ న్నారు. కార్వేటినగరం వీధుల్లో ఐరన్ విద్యుత్ స్తంభా లను తొలగించాలని సర్పంచ్ ధనంజయవర్మ కోరారు. అంగన్వాడి సూపర్వైజర్లు ట్రైంకు రావాలని సూచించారు. ఎంపీడీవో మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీలు పలువురు పాల్గొన్నారు.